పాత ప్రభువుల దర్జాదర్పాలే పాకృతజనానికి చిషుకర్ర ఇచ్చాయనే సిద్ధాంతాలవారే ఆ ప్రభువుల అడుగుజాడలలో కాపీలుదిద్దుకుంటున్నారని ఆ మధ్య రాజభవన పర్యవేక్షకు డొకాయన వ్యాఖ్యానించగా వాని తాలూకు వ్యాసాన్ని ప్రచురించిన పత్రికకు తాళంవేయమని ప్రభుత్వం నేడు ఉత్తరవు జారీచేసింది.

లంచాలను మార్పించడం దేవునికీతరంగాదని ప్రకటించిన పూజారి పుల్లయ్య అభిప్రాయాన్ని హార్షిస్తూ నేడువివిధదేశాలనుండి తంతులుచేరాయి.

ఏనుగుల వ్యవసాయంతోబాటు, జీబ్రాల జట్కాలనుకూడా వాడుకలోకి తెస్తే రిక్షాకూలీలు నాల్గుకాలాలపాటు బ్రతుకుతారని వాహనాల రిసెర్చిడిపార్టుమెంటు డైరెక్టరొకాయన అన్నారిక్కడ. కొన్ని పట్టణాలను పాడు చేయుడానికి వీలు లేకుండా కమిషనర్లనే- కాలకింకరులు అడ్డుపడుతున్నారు. కాబట్టి ఇకనైనను పునర్విచారించి ఆ పదవులను తొలగించవలసిందిగా పురపాలకాధ్యక్ష సంఘం పోరెడుతోంది.

విశాఖ సముద్రతీరాల జరుగుతున్న పూల బంతాటలలో మాలతీల తమ్మ మాధవసేతులు సెమీఫైనల్సుకు వచ్చారు. వీరుభయులు రేపు రాత్రి 7-30 గంటలకు అదే తీరాన చివరి ఆట ఆడుతారు...

ఇక వాతావరణం...వచ్చేనాల్గుమాసాలవరకు. ఆచార్యాగ్రంవద్ద లేచిన సుడిగుండం ఇప్పటికి వాంచాపర్వత పరిసరాలకు వ్యాపించింది. స్వకాలంలో బుద్ధదేవుడు తోడ్పడితే త్వరలోనే ఇది ప్రశాంతి నందవచ్చు...మైదానపు భూములలో గాలి తడి పొడిగా ఉంటుంది...తెలుగులో వార్తలు సమాప్తి.

(శ్రోత: కొండూరి నరసింహం)

స్కెచ్

# తెరవెనుకటి నిజం

కె. రామలక్ష్మి

"మీ పేరేమిటో తెలుసుకోవచ్చా?" అడిగింది యువతి.

"ఆఁ... పేరులో ఏముందిలెండి...అయినా మొన్ననేగా మనం యిక్కడే అనుకోకుండా కలుసుకున్నాం?" అన్నాడు యువకుడు.

"ఓ-ఔనండీ, ఎలా మరిచిపోయానో!—మీరు ఓ రచయిత కదూ?"

"మీరాసంగతి మరిచిపోయినా యిబ్బంది లేదు" అన్నాడు యువకుడు.

"మావారుకూడా చెప్పేరు..."

"అయితేసరే. నేను రచయితననే ఒప్పుకుంటున్నా."

"బాగా రాస్తారన్న మాట?"

"ఆఁ...బాగేమిటి? చాలా మందికంటె నయం. అయినా, ఆవిషయం యింక చాలిద్దామా?"

"రచయితలంటే మీకాట్టే ఇష్టంలేనట్లుంది?" అన్నది యువతి.

"అలాంటిదేం లేదే..."

"ఇక్కడ మీకు బాగానచ్చుతుందికాబోలు" అడిగింది యువతి.

"బాగానే వుంటుంది—ఎక్కడేనా. ఒచ్చిన చిక్కేడబ్బుదగ్గర..." అన్నాడు యువకుడు కొంచం ఆలోచలో మునిగినట్లు.

యువతి ఎందుకో తనలో తను నవ్వుకుంది.

"ఎందుకో నవ్వుకుంటున్నారు తెలుసుకోవచ్చా?" అడిగాడు.

"మీమాటలు విని." ఇదివిని అతడూ కొంచం నవ్వుకున్నాడు.

"డబ్బా - నేనూ - యింకేముంది?" అన్నాడతను తిరిగి.

"డబ్బుకి చాలా యిబ్బంది పడ్డారేమిటి?" అమాయకంగా అడిగింది యువతి.

"అలాంటి యిబ్బందిలోనే దినాలు గడుస్తున్నాయి. ఎప్పుడూ డబ్బుకి కొరతే...అన్నింటికీ..." ఇక మాటలు పైకి వినిపించలేదు. కాని యువకుని చూస్తూన్న ఆ యువతికి తెలిసింది—ఇంకా అతను మాట్లాడుతూనే వున్నాడని.

"మరి మీబట్టలూ, వేషంచూస్తే, అలా అనిపించడంలేదే?"

"అది నిజమే. ఈగుడ్డలకీ చెప్పులకీ—చాలా నే అయింది ఖర్చు" అన్నాడు యువకుడు.

"మరింకనేం!" అన్నట్టు చూచింది యువతి.

"ఓ సినిమాకంపెనీవాళ్లు యిస్తున్నారు డబ్బు. పాపం! వాళ్ళకేం రాయకపోయినా సరే... వారి దృష్టిలో అలా యివ్వడం—నన్ను గౌరవించటం అని" అన్నాడు యువకుడు.

"కథేమైనా రాస్తున్నారా?"

"ఆఁ... అద్భుతమైనది!" హాస్య ధోరణిలో అన్నాడు.

"నిజం చెప్పండి. వేళాకోళం దేనికి?" అంది యువతి.

"అబ్బే. మీరెవరని వేళాకోళం ఆట్టానికి? నిజంగానే."

"ఎలాంటి కథో?"

"ఎలాంటి కథేమిటి? చెప్పడం చాలాకష్టం. యిప్పటి ప్రమాణాలకి సరిపడేదే" అన్నాడు యువకుడు.

"అంటే? నాకర్థం అవడంలేదు - మీరు చెప్పేది" అంది యువతి.

"అంటే ఏమీలేదు-కథల్లో యిప్పటి ప్రమాణం మీకు తెలియకపోడంలో ఆశ్చర్యంలేదు... చూడండి...డబ్బూ-ప్రేమా-ఈ రెండే యిప్పటి కథల ప్రమాణాలు. ఏకథకుడు రాసినా యీరెండే విషయాలు-ఇవితప్ప యింక రాయడానికికూడా సంగతులులేవు...వినడానికీ చూడడానికీ చాలా సంగతులేవున్నాయి. కాని రాయడానికి ఈరెండే సంగతులు!" అన్నాడు యువకుడు ఉపన్యాస ధోరణిలో. "వాళ్లకి డబ్బూ ప్రేమే కావాలి."

"ఎవరికి?" అంది యువతి ఆత్రుతతో.

"ఇంకెవరికి? అమ్మాయికీ అబ్బాయికీని" అన్నాడు.

"అయితే సుఖాంతమా?"

"ఆహాఁ...చూసినవాళ్ళు - నవ్వలేక బాధ పడాల్సిందే!"

"నిజంగానే?" అంది యువతి- కొంచం నమ్మడం కష్టంగా తోచినట్టుంది ఆమెకి.

"నిజంగానే పొట్ట చెక్కలయేలా నవ్వించే కథ"అన్నాడు యువకుడు.

"నేనమ్మలేను. అదేమిటి అలా మాట్లాడుతారు? ద్వంద్వార్థాలతో మాట్లాడ్డం మీకలవాటు కాబోలు."

"ద్వంద్వార్థం అంటే, అదేమిటి?"అన్నాడు అమాయకంగా యువకుడు.

"ఆ మీకు తెలియకేం! నాతో మొదటినుంచీ అలాగే మాట్లాడారు మీరు" అంది యువతి.

"నాకు తెలియలేదే" అన్నాడు యువకుడు.

"నే ఏం మాట్లాడానో నాకే తెలియలేదేమో" అన్నాడు యువకుడు. యువతి యింక ఆపుకోలేక గట్టిగా నవ్వింది.

"మీకా ఏంమాట్లాడారో తెలియకపోవడం?" అంటూనే మళ్ళీ నవ్వింది. "అందరిలాంటివారు కాదు మీరు—చాలామందికంటె నయమే, తాగినవాడి పరిస్థితిలోలేరు మీరు. మీరేంమాట్లాడేరో మీకు బాగా తెలుసు." మళ్ళీ నవ్వింది....మళ్ళీ నవ్వింది.

"చాలామంది రచయితలకంటె మీరు చాలా నయం...చూడండి ఏరచయితా యింత ఒళ్లుతెలిసి మాట్లాడగా నే వినలేదు. మీలాంటి రచయితలున్నారా అసలీ ప్రపచంలో? నాకీవేళే తెలిసింది వున్నారని! నిజంగా మీరద్భుతమైనవారండీ. మీలాంటివారినెక్కడా చూల్లేదు"అని మళ్ళీనవ్వడం మొదలెట్టింది.

"ఆ నవ్వు ఆపి, మీఉద్దేశం చెప్పండి, అంతే కాని అలా నవ్వుతూ చెప్తే నాకేం అర్థమవడం లేదు."అన్నాడు యువకుడు అమాయకంగా.

అయినా ఆమె అతని ధోరణి వినే స్థితిలో లేదు... యువకుడు ఆమె దృష్టిలో అద్భుత రూపం దాల్చి అపరిమిత పరిణామాన్ని పొంది-అంతా వ్యాపించిపోయాడు. "నిజంగా మీరు అద్భుతమైనవారండీ..."అంటోంది-అర్థనిమీలిత నేత్రాలూ, వశం తప్పినమేనూ, మాటలేని ఆవేశమూ ఆమెని పూర్తిగా మార్చేశాయి. యువకునికి భయంవేసింది..."నిజంగా అంత అద్భుతం ఏముంది నాలో?" అనుకున్నాడు. "భగవాన్! ప్రబంధకన్యలా వుందే! నాక్కావలసిందంతా డబ్బే; బాబూ! ప్రేమ అసలొద్దు"అనుకున్నాడు.

"ఆమె భర్త ఎక్కడ? త్వరగా యీ దారిన వస్తే బాగుండును! అసాధ్యురాల్లావుందే!... నాక్కావలసిందంతా డబ్బే! యింకేం అక్కర లేదు..."అనుకుంటూనే యువకుడు ఏ దారిన వెళ్ళాలా అనే ఆలోచనలో పడిపోయాడు.